మీ మేలు కోసం కడదాకా నిలబడతా



సాక్షి ఇంటర్వ్యూ

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి స్ఫూర్తితో ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని వైఎస్సార్‌సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు స్పష్టం చేశారు. ఉత్తర నియోజకవర్గాన్ని నంబర్ 1గా నిలిపి అత్యుత్తమంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఐదేళ్లుగా నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేశానని, ఎన్నో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూసి మరింత చేరువయ్యానన్నారు. ఈ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ, అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పలు అంశాలను శుక్రవారం ఆయన 'సాక్షి'తో పంచుకున్నారు.

– సీతంపేట

- ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి..
- ఉత్తర నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతా..
- రూ.453 కోట్లతో 'ఉత్తర'ను ఎంతో అభివృద్ధి చేశాం
- చిట్టచివరి లబ్ధిదారుడి వరకూ సంక్షేమ ఫలాలు అందించాం
- దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరించాం
- సంక్షేమాభివృద్ధి.. జగన్ సుపరిపాలనే గెలిపిస్తాయి
- ఈ సారి 'ఉత్తర'లో పార్టీ జెండా ఎగరడం ఖాయం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



ఐదేళ్లలో నియోజకవర్గ ప్రజలతో ఎలా మమేకమయ్యారు?

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ అన్ని విధాల అండగా నిలిచాను. 2019 ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు(టీడీపీ) మొహం చాటేసినా.. ప్రజల సంక్షేమం, బాధ్యతను నా భుజస్కంధాలపై వేసుకుని కంటికి రెప్పలా చూసుకుంటున్నాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సచివాలయ వ్యవస్థను, అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువయ్యాను.

నియోజకవర్గంలో గుర్తించిన సమస్యలు ఏంటి?

అభివృద్ధి విషయంలో ఉత్తర నియోజకవర్గం గతంలో పూర్తిగా వెనుకబడి ఉంది. జీవీఎంసీ పాఠశాలల్లో సరైన వసతులు లేవు. కేవలం నాలుగు మాత్రమే ప్రభుత్వ ఆస్పత్రులు ఉండటంతో వైద్యం కోసం కేజీహెచ్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. కొండవాలు ప్రాంతాల్లో సరైన మెట్ల మార్గాలు, రక్షణ చర్యలు లేక ప్రజలు అవస్థలు పడేవారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక ఇబ్బంది పడేవారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా ఉండేవి కాదు. ఇలా గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించాలని నడుం బిగించాను.

నియోజకవర్గ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఏవిధంగా కృషి చేశారు?

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో రూ.435 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాను. 17 వార్డుల్లో రూ.50 కోట్లతో బీటీ రోడ్లు, రూ.38 కోట్లతో సీసీ రోడ్లు, రూ.36 కోట్లతో డ్రెయిన్లు, రూ.16 కోట్లతో రోడ్ కమ్ డ్రెయిన్లు, రూ.18 కోట్లతో సామాజిక భవనాలు, రూ.3 కోట్లతో బరియల్ గ్రౌండ్స్, రూ.1.61 కోట్లతో బస్ షెల్టర్లు, రూ.5.25 కోట్లతో పట్టణ ఆరోగ్య కేంద్రాలు, రూ.19 కోట్లతో రహదారుల విస్తరణ, రూ.5.28 కోట్లతో కొండవాలు ప్రాంతాల్లో మెట్ల మార్గాలు, రూ.3.86 కోట్లతో నాడు–నేడు ద్వారా జీవీఎంసీ పాఠశాలల అభివృద్ధి, రూ.2.17 కోట్లతో స్మార్ట్ సిటీ స్కూళ్ల నిర్మాణం, రూ.127 కోట్లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కొత్త సబ్ స్టేషన్లు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి, పార్కులు, ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల సమస్యలు పరిష్కరించాం.

సంక్షేమ పథకాలు ఎలా అమలు చేశారు?

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో కుల, మత, రాజకీయాలకు, అవినీతికి తావులేకుండా ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలతోపాటు ప్రతి సంక్షేమ పథకాన్ని చిట్టచివరి లబ్ధిదారుడి వరకు చేరేలా చూశాను. సుమారు 28 వేల మందికి ఇళ్ల పట్టాలు, 7 వేల మందికి టిడ్కో ఇళ్లు, 19 వేల మందికి పింఛన్ కానుక, 26 వేల మంది విద్యార్థులకు అమ్మ ఒడి, 21 వేల మందికి విద్యా దీవెన, 12 వేల మందికి వసతి దీవెన, 12 వేల మందికి వైఎస్సార్ చేయూత, 37 వేల మందికి ఆసరా, 415 మందికి రూ.5.70 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధి.. ఇలా ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేశాను. సంక్షేమ పథకాల ద్వారా రూ.3,184 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూర్చాను.

ఈ ఎన్నికల్లో విజయానికి మీ వ్యూహమేంటి?

అభివృద్ధి, సంక్షేమమే నా ఆయుధం. మునుపెన్నడూ లేని విధంగా ఉత్తర నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రభుత్వం అమలు చేసిన 21 సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేర్చాను. ముఖ్యంగా గత ప్రభుత్వాలు పట్టించుకోని దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపాను. ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించి ప్రతి గడపకు వెళ్లడం ద్వారా ప్రజల నుంచి అపూర్వ ఆదరణ పొందాను. అన్ని వర్గాల ప్రజలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి వారి మద్దతు పొందాను. వైఎస్సార్‌సీపీలో చేరికలు నాకు మరింత బలాన్ని చేకూర్చాయి. ప్రత్యర్థి కంటే ఎంతో మిన్నగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాను. మేం చేపట్టిన సంక్షేమాభివృద్ధి, సేవా కార్యక్రమాలే నన్ను గెలిపిస్తాయి.

ఎమ్మెల్యేగా గెలిస్తే ఏం చేస్తారు?

ఈ సారి ఉత్తరలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం తథ్యం. ఎమ్మెల్యేగా గెలిస్తే ఉత్తర నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాను. అర్హులందరినీ గుర్తించి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తాను. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాను. యువతకు, క్రీడాకారులకు ప్రాధాన్యమిస్తూ ఉద్యోగాలు, ఉపాధి కల్పన, క్రీడల్లో ప్రోత్సహిస్తాను.

ప్రజలకు ఏం చెబుతారు?

2019కి ముందు ఆ తర్వాత ఉత్తరలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని బేరీజు వేసుకోవాలి. ఎమ్మెల్యేగా నేను గెలవకపోయినా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను. కరోనా మహమ్మారి విరుచుకు పడిన సమయంలో ప్రజలకు అండగా ఉన్నాను. ఆ సమయంలో గెలిచిన ఎమ్మెల్యే గాని, ఇపుడు పోటీ చేస్తున్న వ్యక్తిగాని ఎక్కడా కనిపించలేదు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ప్రజలకు నిత్యం అంటుబాటులో ఉండి కంటికి రెప్పలా చూసుకున్నాను. ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాను. మరిన్ని పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాను.

ప్రజల కష్టాలను ఎలా తీర్చారు?

బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని ఉత్తర పార్టీ కార్యాలయంలో వారంలో నాలుగైదు రోజులు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు, సమస్యలు, అవసరాలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేశాను. గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలోని 17 వార్డుల్లో గల ప్రతి ఇంటిని సందర్శించాను. స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపాను.

'నవరత్నాలు ప్లస్'తో ఇచ్చే భరోసా?

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారు. 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారు. ఇప్పటి వరకు దేశంలో ఏ సీఎం ఇలా చేయలేదు. నేడు మరో రెండడుగులు ముందుకేసి సంక్షేమ పథకాల లబ్ధిని కొనసాగిస్తూ.. కొన్ని పథకాల లబ్ధిని పెంచారు. పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాలు ప్లస్ అందేలా చూస్తాను. ప్రజలకు భరోసానిచ్చేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం.

యువతకు ఉపాధి అవకాశాలు.. పెట్టుబడుల కోసం చేసిన కృషి ఏంటి?

ఉత్తరలో గతంలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా కోటి రూపాయల పెట్టుబడి తేలేదు. ఐదేళ్లల్లో రూ.1,500 కోట్ల పెట్టుబడులు తెచ్చాను. రహేజా గ్రూప్ ఆధ్వర్యంలో కైలాసపురం రోడ్‌లో 17 ఎకరాల్లో రూ.750 కోట్లతో ఇనార్బిట్ మాల్, ఐటీ టవర్, బిర్లా కూడలిలో రూ.250 కోట్లతో ఏఎంసీ మాల్, మరో రూ.500 కోట్లతో గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు శరవేగంగా జరుగుతోంది. వీటి వల్ల 15 వేల మంది స్థానికులకు ప్రత్యక్షంగా.. మరో 10 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

ఇంకా ఏమేం చేశారు?

కొండవాలు ప్రాంతాల్లో వసతులు, విద్యుత్ సమస్యల పరిష్కారం, 2004 మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రహదారుల విస్తరణ, పేదల వైద్యానికి భరోసా, జీవీఎంసీ పాఠశాలల్లో కార్పొరేట్ వసతులు, 53, 43 వార్డుల్లో రోడ్డు కనెక్టింగ్ బ్రిడ్జిల నిర్మాణం, గిరిప్రదక్షిణ రహదారుల ఆధునికీకరణ, ప్రధాన కూడళ్ల బ్యూటిఫికేషన్, కొత్తగా 7 ఆస్పత్రుల నిర్మాణం, జూనియర్ కళాశాల, 24/7 తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకున్నాను. కరోనా సమయంలో వైరస్ నియంత్రణకు మందులు చల్లడం, ప్రజల వైద్యానికి అవసరమైన మందులు, ఆస్పతుల్లో బెడ్లు, నిత్యావసర సరకులు అందేలా చూశాను.

● రైల్వే న్యూకాలనీ మసీదులో..



ముస్లింల మద్దతు కోరుతున్న కె.కె.రాజు

● ఎన్‌జీజీవోస్ కాలనీ ఆంటోని చర్చిలో..



కె.కె.రాజును ఆశీర్వదిస్తున్న ఫాదర్ నెల్సన్ పీటర్

● నక్కవానిపాలెం దుర్గాదేవి ఆలయంలో..



భక్తురాలి తలపైకి ఘటం ఎత్తుతున్న కె.కె.రాజు

ప్రతి చోటా కె.కె.రాజు

తాటిచెట్లపాలెం: వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతున్నారు. జీవీఎంసీ 42వ వార్డు రైల్వే న్యూకాలనీ మసీదును శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ముస్లింలను కోరారు. వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, ఆళ్ల శ్రీనివాసరావు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు కె.వి.బాబా, నాయకులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రార్థనలు

మద్దిపాలెం: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీవోస్ కాలనీ ఆంటోని చర్చి ప్రార్థనల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొన్నారు. ఆయనకు చర్చి ఫాదర్ నెల్సన్ పీటర్ ఆశీస్సులు అందజేశారు. కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

అభయ దుర్గాదేవికి పూజలు

సీతమ్మధార: జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెంలో అభయ దుర్గాదేవి వార్షికోత్సవ పండగ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల తలపై ఘటాలు పెట్టి భక్తిని చాటుకున్నారు. కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ జి.వి.రమణి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కె.కె.రాజుకు మద్దతుగా బైక్ ర్యాలీలు

సీతంపేట/కంచరపాలెం/సీతమ్మధార/తాటిచెట్లపాలెం/మద్దిపాలెం: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు మద్దతుగా అన్ని వార్డుల్లో భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. 44వ వార్డులో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, ఉత్తర ఎన్నికల పరిశీలకుడు బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి కె.కె.రాజును ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపించాలని బాణాల కోరారు. పార్టీ నాయకులు బాణాల తరుణ్, హబీబ్, కాయల శ్రీను, ఇజ్జు సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

➡ 25వ వార్డు సీతంపేటలో కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ చేశారు.

➡ 46వ వార్డులో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ బైక్ ర్యాలీ చేసి కె.కె.రాజును అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.



44వ వార్డులో బైక్ ర్యాలీ చేస్తున్న ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, నాయకులు

➡ 24వ వార్డులో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, నాయకులు, యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని ప్రచారం చేశారు.

➡ 45వ వార్డులోని పలు ప్రాంతాల్లో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కంపా హనోకు ఆధ్వర్యంలో పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కె.కె.రాజును, బొత్స ఝాన్సీని గెలిపించాలని వీరు ప్రజలను కోరారు. పార్టీ నాయకులు హరిపట్నాయక్, ఇన్చార్జి ప్రవీణ్‌వర్మ, నానిబాబు, మాత ఈశ్వర్, ముప్పిడి రామారావు, నేపాల్ శ్రీను, జోగినాయుడు, దొరబాబు, పైడి శ్రీను, యోగి, కత్తుల ప్రభాకరరావు, దుర్గ, నాయుడు, పైడినాగరాజు, నల్లబోతుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



46వ వార్డులో బైక్ ర్యాలీ చేస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

➡ 51వ వార్డులో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బైక్ ర్యాలీని వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి జెండా ఊపి ప్రారంభించారు. డైరెక్టర్ పైడి శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

కె.కె.రాజుకు మద్దతు



ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు మద్దతు తెలుపుతున్న ముస్లిం కమిటీ సభ్యులు

సీతమ్మధార: వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు ఎన్నికల వేళ మద్దతు పెరుగుతోంది. శుక్రవారం బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయనను పలు సంఘాల నాయకులు కలిసి మద్దతు తెలిపారు. విశాఖ మారుతీ నాయీ బ్రాహ్మణ నాదస్వర డోలు కళాకారుల సంఘ సభ్యులు, విశాఖ జిల్లా సీరత్ కమిటీ సభ్యులు తమ మద్దతు ప్రకటించి ఎన్నికల్లో కె.కె.రాజును గెలిపించుకుంటామన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి జనసేన శ్రేణులు





వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన శ్రేణులు, యువతతో ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు


సీతమ్మధార: జీవీఎంసీ 26వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు పాండవ శ్రీనివాసరావు, పాండవ ఈశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు జనసేన పార్టీ నాయకులు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమక్షంలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ విజయానికి కృషిచేయాలని కోరారు. సోదరుడిలా ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటానని వారికి కె.కె.రాజు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నరల సతీష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

➡ ఉత్తర నియోజకవర్గంలోని జనసేన యువకులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కె.కె.రాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీ గెలిపించేలా కృషి చేయాలని కోరారు. ముప్పల పోలారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని సింధూర ఫంక్షన్ హాల్‌లో విశాఖ కేంద్ర బ్రాహ్మణ అర్చక పురోహిత సేవ సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజును బ్రాహ్మణులు వేదమంత్రాలతో ఆశీస్సులు అందించారు. అనంతరం వినతిపత్రం అందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కె.కె.రాజు అన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ద్రోణంరాజు శ్రీవత్సవ్, సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సింగ్, కె.సుశీల, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జర్ర అప్పారావుకు చందు పురస్కారం



సీతంపేట: ఆచార్య చందు సుబ్బారావు లిటరరీ అండ్ కల్చరల్ ట్రస్టు ప్రతి ఏటా ఇస్తున్న సాహిత్య సేవా పురస్కారం 2024 సంవత్సరానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య జర్ర అప్పారావుకు అందజేయాలని నిర్ణయించినట్టు ట్రస్టు కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ఒక ప్రటనలో పేర్కొన్నారు. తెలుగు సాహిత్యం, సంస్కృతికి పట్టుకొమ్మగా విలసిల్లుతున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ వికాసానికి జర్ర అప్పారావు చేసిన కృషి, నిబద్ధతకు గుర్తింపుగా ఈ నెల 18న విశాఖ పౌర గ్రంథాలయంలో ట్రస్టు నిర్వహించే సభలో పురస్కారం ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.

ఆశీర్వదించండి



చిన్నూరు మసీదు వద్ద ముస్లింలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు అక్కయ్యపాలెం చిన్నూరు మసీదు ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదులో పెద్దలు కె.కె.రాజును ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. ప్రజలందరికీ అండగా ఉంటానన్నారు. బులుసు జగదీష్, బొడ్డేటి కిరణ్, నవాబు పాల్గొన్నారు.

పోర్టు స్టేడియంలో ప్రచారం..

అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ప్రచారం నిర్వహించారు. వాకర్స్‌తో మాట్లాడి, ఉత్తరలో చేపట్టిన అభివృద్ధి వివరించారు. 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సింగ్, దేవుడు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

మద్దిపాలెం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కోరారు. 51వ వార్డు లేన్సమ్ గ్రీన్స్ అపార్ట్‌మెంట్ వాసులు శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ పాలనలో వార్డులన్నీ అభివృద్ధి చెందాయన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ పార్టీ గెలుపునకు అందరూ సహకరించాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, అమర్‌రెడ్డి, ప్రభాకర్, అనిల్‌కుమార్, ఎ.వి.ఎస్.రాజు, పైడి కృష్ణారావు మాస్టరు, తదితరులు పాల్గొన్నారు.



55వ వార్డులో ప్రచారం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు తదితరులు

కంచరపాలెం: జీవీఎంసీ 55వ వార్డు కంచరపాలెం ధర్మానగర్, తిక్కవానిపాలెం ప్రాంతాల్లో కార్పొరేటర్ కె.వి.ఎన్.శశికళ, వార్డు ఎన్నికల పరిశీలకుడు బ్యాకీ శ్యామ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో ఇంటింటా ప్రచారం చేశారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు పాల్గొని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి కె.కె.రాజును గెలిపించాలని ప్రజలను కోరారు.

మద్దిపాలెం: 53వ వార్డు మద్దిపాలెంలో వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజులకు మద్దతుగా కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డితో కలిసి వార్డులో ప్రచారం చేసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.